విశాలాంధ్ర కృష్ణా జిల్లా

డిప్యూటీ మేయర్ల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నం నగరపాలక సంస్థ నూతన డిప్యూటీ మేయర్లుగా మాడపాటి విజయలక్ష్మీ, శీలం భారతీ నాగ కుసుమరాణి ప్రమాణ స్వీకారం జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ చేతుల మీదగా చేయించారు. గురువారం మచిలీపట్నం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలు నందు డిప్యూటీ మేయర్ల ఎన్నిక కార్యక్రమం జరిగింది. జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ ప్రిసైడింగ్ అధికారి హెూదాలో నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, ఎక్స్ అఫీషియో మెంబర్, స్థానిక శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య(నాని), కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యుల సమక్షంలో నూతనంగా ఎన్నిక కాబడ్డ వారిచేత ప్రమాణ స్వీకారం చేయించి అధికారిక ధృవీకరణ పత్రాలు అందించారు. జాయింట్ కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలు వివరిస్తూ డిప్యూటీ మేయర్ల ఎన్నికకు 26 మంది సభ్యుల కోరమ్ ఉండాలని తెలియజేస్తూ డిప్యూటీ మేయర్ల ఎన్నికకు 26వ వార్డు కార్పొరేటర్ మాడపాటి విజయలక్ష్మీ, 3వ వార్డు కార్పొరేటర్ శీలం భారతీ నాగ కుసుమరాణి పేర్లను ప్రతిపాదించారు. 14వ డివిజన్ కార్పొరేటర్ కాగిత జవహర్ లాల్ నెహ్రూ, 18వ డివిజన్ కార్పొరేటర్ మేకల సుబ్బన్న, మాడపాటి విజయలక్ష్మీ పేరును ప్రతిపాదించగా, 25వ డివిజన్ కార్పొరేటర్ కొలుసు విజయగంగా, 33వ డివిజన్ కార్పొరేటర్ మీర్ మహ్మద్ సయ్యద్ (అస్గర్) శీలం భారతీ నాగ కుసుమరాణి పేరును డిప్యూటీ మేయర్ ఎన్నికకు ప్రతిపాదించారు. ఇందుకు మిగిలిన సభ్యులు ఆమోదం తెలుపడంతో ఇరువురి ఎన్నికకు ప్రిసైడింగ్ అధికారి అయిన జాయింట్ కలెక్టర్ ఆమోద ముద్ర వేస్తూ వారు డిప్యూటీ మేయర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

అనంతరం జాయింట్ కలెక్టర్ వారిరువురి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వారికి అధికారిక ధృవీకరణ పత్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన డిప్యూటీ మేయర్లకు బందరు శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, మాజీ డిప్యూటీ మేయర్లు ం కవిత, లంకా సూరిబాబు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ ముస్తఫా(అచ్చేబా), మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సిలార్ దాదా, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ బొర్రా విఠల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరమ్మ పదవికి వన్నె తెచ్చారు

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నం పురపాలక సంఘం నుంచి నగరపాలక సంస్థగా మార్పు చెందిన అనంతరం తొలి మేయర్‌గా ఎన్నికైన మోకా వెంకటేశ్వరమ్మ తన పదవిని బాధ్యతాయుతంగా నిర్వహించి వన్నె తెచ్చారని ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని) పేర్కొన్నారు. గురువారం మచిలీపట్నం నగరపాలక సంస్థ సమావేశపు హాలులో కౌన్సిల్ సమావేశం ముగిసిన అనంతరం మేయర్‌గా మోకా వెంకటేశ్వరమ్మ తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామాను కౌన్సిల్ ఈ సందర్భంగా ఆమోదించింది. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ కుటుంబంలో కొడుకుతో పాటు భర్త మోకా భాస్కరరావును పోగొట్టుకొని పుట్టెడు శోకంలో ఉన్నప్పటికీ అప్పగించిన మేయర్ పదవిని బాధ్యతాయుతంగా నిర్వర్తించారని కొనియాడారు. తన పదవి సమయంలో నగర ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ తోటి కార్పొరేటర్ల సమస్యలను పరిష్కరించడంలో కృషి చేశారని అన్నారు. పురపాలక సంఘంలో సీనియర్‌గా ఎంతో అనుభవం కలిగియుండటంతో మేయర్ పదవి అప్పజెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చంద్రయ్య, డిప్యూటీ మేయర్లు తంటిపూడి కవిత, లంకా సూరిబాబు, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం, రెండు కళ్లుగా : ఎమ్మెల్యే వంశీ

విశాలాంధ్ర-గన్నవరం : అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలిస్తున్నారని ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అన్నారు. కొండపావులూరులోని ఎన్.డి.ఆర్.ఎఫ్ సంస్థ నుండి నూజివీడు ఆర్&బి రహదారి వరకు రూ.3 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ముస్తాబాద్ గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి మెచినేని బాబు, జడ్పీటీసి ఎల్జీబెట్ రాణి, సర్పంచి రాధాకృష్ణ, ఎంపీపీ అనగాని రవి తోట వెంకయ్య, పడమట సురేష్, కెలే శివకుమర్ నాయకులు పాల్గొన్నారు.

విద్యా సేవలో యువ పారిశ్రామికవేత్త సాంబయ్యనాయుడు

విశాలాంధ్ర-కృత్తివెన్ను : యువ పారిశ్రామికవేత్త, సంఘ సేవకుడు, సంఘమిత్ర అవార్డు గ్రహీత గాజులు సాంబయ్య నాయుడు పెడన నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 4 లక్షల రూపాయలు విలువ చేసే నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. పెడన నియోజవర్గంలో ఉన్న 259 ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 15 వేలమంది పిల్లలకు ఒక్కొక్కరికి 8 నోట్ పుస్తకాలు చొప్పున పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖాధికారి తహేరా సుల్తాన్ చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. సాంబయ్య నాయుడును సత్కరించారు. సమాజ సేవకు తోడ్పడుతున్న సాంబయ్య నాయుడు ను అందరూ ఆదర్శంగా తీసుకుని తమవంతుగా సమాజసేవ కార్యక్రమాలు చేయాలని అధికారులు సూచించారు.

'జగనన్న సురక్ష'పై సర్వే

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 19వ తేదీన కూచిపూడి సచివాలయంలో నిర్వహించే 'జగనన్న సురక్ష'క్యాంప్ కోసం గురువారం సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం కేటాయించిన 11 రకాల సర్టిఫికెట్ల పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి ఇస్లావత్ భవాని పర్యవేక్షణలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

200 మందికి ధృవపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కాజ-1 సచివాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో 200 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల సచివాలయ కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం యొక్క ఆశయాలను వివరించారు. సర్పంచ్ కొడాలి భవాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ మందా శ్రీనివాసరెడ్డి, ఎం.డి.ఓ. జి.సుధా ప్రవీణ్, ఈవో పి ఆర్ డి వీర్ల సీతారామరాజు, మొవ్వ మండల ప్రత్యేక అధికారిగా నున్న భూగర్భ జల శాఖఅధికారి (డిటి). విజయవర్ధనరావు, పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి ఏడివి ఎల్ ప్రసాద్, వీఆర్వో జొన్నలగడ్డ రాఘవులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఐసీని ఆదరించాలి : సుధాకార్‌బాబు

విశాలాంధ్ర-గుడివాడ : దేశాభివృద్ధిలో ఎల్ఐసి జీవితభీమా సంస్థ ప్రధాన పాత్రను పోషిస్తుందని ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ డా॥ జి.సుధా కర్‌బాబు అన్నారు. గురువారం స్థానిక ఎల్ఐసి బ్రాంచ్‌లో ఎస్‌డియంను సదర్శంచి డెవలప్ మెంట్ అధికారులు, ఎల్ఐసి ఏజెంట్లుతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూదేశంలో ప్రకృతి వైపరీత్యాలు సంబవించినప్పుడు ఉదారంగా డెత్ క్లయిములు చెల్లించి కుటుంబాలకు ఆర్థికంగా భరోసాను కల్పిస్తుందన్నారు. డివిజనల్ సేల్స్, మార్కెటింగ్ మేనేజర్లు శివనాగప్రసాద్, శివప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ ఎవివి సత్యనారయణ, ఎబియం సిహెచ్ సుబ్బారావు, డవలప్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

అన్నసమారధన

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక బంటుమిల్లి రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వద్ద శ్రీ షిరిడి సాయిబాబా అన్నదాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు అల్లాడ దుర్గ, మీగడ సత్యనారయణ, విజయ, మహేశ్వరి, దుర్గకాంత్‌లు మాట్లాడుతూ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా నిరాటంకంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

28న ఉమ్మడి కృష్ణాజిల్లా ఖో-ఖో సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-గుడివాడ : ఉమ్మడి కృష్ణా జిల్లా ఖో -ఖో అసోసియేషన్ అధ్వర్యంలో ఈ నెల 28న ప్రత్యేక సర్వ సభ్య సమావేశాన్ని విజయవాడలోని పటమట ఎస్.వి.బి.వి.ఎన్.హై స్కూల్‌లో నిర్వహిస్తునట్లు అసోసియేషన్ కార్యదర్శి ఎం.వి.ఎస్.ఎస్.ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ క్రీడా నియమావళి నియమ నిబంధనల ప్రకారం ఉమ్మడి కృష్ణాజిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. 28వ తేదీ ఉదయం 10 గంటలకు నామి నేషన్ల స్వీకరణ, 11 గంటలకు నామినేషన్ల పరిశీలన, 12 గంటలకు నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం జరుగుతుందని ప్రసాద్ వెల్లడించారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికల అధికారిగా హైకోర్టు అదనపు ప్రభుత్వ న్యాయవాది బి.కె.వి రమణి వ్యవహరిస్తారన్నారు. అనంతరం 4.30కి ప్రత్యేక సర్వసభ్య సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని జిల్లా ఖో-ఖో సంఘం, అనుబంధ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు ,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనాలని కార్యదర్శి ప్రసాద్ కోరారు.

దోమల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో దోమలను నిర్మూలించేందుకు చర్యలు చేపట్టారు. రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని బుధవారం రాత్రి పంచాయితీ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, ఉపసర్పంచ్ సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావులు దోమల మందును పొగ ద్వారా పిచికారి చేశారు. సీజనల్ వ్యాదులు రాకుండా మొదటి రోజు సీతాయలంక, వసుమట్ల, కొత్తపేట, ప్రాంతాలలో దోమల మందును పిచికారి చేసినట్లు సర్పంచ్ ఉమా తెలిపారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, బాపులపాడు

ఆర్.ఓ.సి.నెం.173/2023 **టెండరు ప్రకటన** తేదీ : 5.7.2023

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, **బాపులపాడు** గ్రామపంచాయతీ నందు **2023-2024** సంవత్సరమునకుగాను ఈ దిగువ తెల్పిన సామాగ్రి సప్లయి చేయుటకు గాను **ది.18.07.2023వ తేదీ మంగళవారం ఉదయం 10.30 గం.ల నుండి 11.30 గం.ల వరకు** సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. దాఖలు కాబడిన టెండర్లు అదేరోజు **మధ్యాహ్నం 12.00గం.లకు** హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. ఇతర విషయములు కార్యాలయ పనివేళలో తెలుసుకోవచ్చును.

వ.నెం.	టెండరు వివరం	టెండరు కాలము	చెల్లించవలసిన ధరావతు మొత్తము(రూ.)
1	మంచినీటి సరఫరా సామాగ్రి	ది.01-04-2023 నుండి ది.31-03-2024 వరకు	2000/-
2.	పారిశుధ్యం సామాగ్రి	,,	2000/-
3.	స్టేషనరీ	,,	2000/-
4.	వీధిలైట్ల సరఫరా సామాగ్రి	,,	2000/-

గమనిక : టెండరు ఆమోదించుటకు, తిరస్కరించుటకు, నిలుపుదల చేయుటకు పూర్తి అధికారం గ్రామ పంచాయతీకి కలదు. గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరపబడును, ఆలస్యమునకు వడ్డీ చెల్లించబడదు.

సం/- సి.వి.ఎల్.ఎస్.ఆర్.వి. ప్రసాద్
గ్రామ పంచాయతి కార్యదర్శి, బాపులపాడు

సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని..

18న కలెక్టరేట్‌ల ఎదుట ధర్నా

విశాలాంధ్ర-మచిలీపట్నం : సాంఘీక సంక్షేమ హాస్టల్లోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 18వ తేదీన కలెక్టరేట్‌ల ఎదుట ధర్నా చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం.సాయికుమార్ పిలుపుని చ్చారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య కృష్ణా జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సాయికుమార్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వానికి కనిపించవా, కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి సొంత భవనాలు నిర్మించాలని ఆయన అన్నారు. వార్డెన్, కుక్కు, కమోడిటీ, వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మెనూ పెంచారు కానీ, మెస్ చార్జీలు పెంచలేదని ఆయన వెల్లడించారు. కృష్ణా యూనివర్సిటీలో హాస్టల్ లేకపోవడంతో విద్యార్థులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది విద్యార్థులు, పక్క జిల్లాల నుంచి వచ్చి ఇక్కడ చదువుకుంటున్నారని, విద్యార్థులు హాస్టల్ సదుపాయం లేక, బయట రూములు అద్దెకు తీసుకొని ఉంటున్నారని ఆయన అన్నారు. ఈ మధ్యకాలంలో అద్దెకు ఉండి ఓ విద్యార్థిని విద్యుత్ షాక్ గురై చనిపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి స్పందన కరువైందని, కనుక వెంటనే కృష్ణ యూనివర్సిటీలో హాస్టల్ వసతి కల్పించాలని కోరారు. నాడు నేడు కింద మంజూరు అయిన ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చందు, బన్నీ, కార్తీక్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వర్ష బీభత్సం

అవనిగడ్డలో జలమయమైన రహదారులు, భట్ల పెనుమర్రు ప్రాంతంలో నీటమునిగిన పంట పొలాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ/కూచిపూడి : జిల్లాలో వర్షం బీభత్సం సృష్టించింది. గురువారం వేకువజామున ప్రారంభమైన వర్షం ఉరుములు, మెరుపులు, ఈదుర గాలులతో భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడటంతో పలువురు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ కార్యాలయాలకు పలు పనులపై వచ్చే వారు కార్యాలయాన్ని జలదిగ్బంధంలో చిక్కుకుపోవడంతో అసహనానికి గురైయ్యారు. మొత్తం మీద వేకువజామున కురిసిన వర్షానికి దివిసీమలో పెద్ద నష్టమేమి జరగలేదు కానీ రైతులకు మాత్రం ఊరట నివ్వడంతో రైతులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టే కార్యక్రమంలో నిమగ్నమవుతున్నారు.

జలసముద్ర"మైన వరి పొలాలు.

కూచిపూడిలో గురువారం వేకువజామున కుండపోత వర్షంతో వరి నాటిన పొలాలు నీట మునిగాయి. ఇప్పటికైనా డ్రైనేజీ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికనైనా మేజర్ మైనర్ తొలగించితే పొలాలలో అధికంగా ఉన్న నీరు పోయే అవకాశం ఉంటుందని రైతులు కోరుకుంటున్నారు.

పదవికి వన్నె తేవాలి : మంత్రి జోగి

విశాలాంధ్ర-పెడన : అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పెడన పట్టణ వాసులకి గతంలో ఏ విధంగా అందించబడ్డాయో అదే మాదిరిగా ఆ రెండింటినీ కొనసాగిస్తూ చైర్‌పర్సన్ పదవికి వన్నెతెస్తూ, పార్టీ ప్రతిష్టను పెంపొందించే విధంగా కృషి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ సూచించారు. పెడన పట్టణంలో గురువారం మున్సిపల్ నూతన చైర్పర్సన్‌గా కటకం నాగకుమారి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పెడన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక కార్యక్రమానికి ప్రిసైడింగ్ అధికారిగా మచిలీపట్నం ఆర్డీవో ఐ.కిషోర్ వ్యవహరించారు. తొలుత పెడన మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ బళ్ళ జ్యోత్స్నారాణి 7వ వార్డు కౌన్సిలర్ కటకం నాగకుమారిని ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా ప్రతిపాదించగా, 19వ వార్డు కౌన్సిలర్ సిరివెళ్ల జై యేసు బలపరిచారు. పోటీ అభ్యర్థి ఏ ఒక్కరు లేకపోవడంతో నూతన ఛైర్‌పర్సన్ కటకం నాగకుమారి ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ఎన్నికల అధికారి ఐ కిషోర్ అధికారికంగా ప్రకటించారు. అనంతరం మంత్రి జోగి రమేష్ పెడన మున్సిపల్ నూతన చైర్పర్సన్ పదవికి ఎన్నికైన కటకం నాగకుమారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చైర్‌పర్సన్ పదవిని అలంకరించడం ఒక మంచి పరిణామం అని, పుర ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగడం ఎంతో అదృష్టమని, గురుతర బాధ్యతతో కూడిన పదవి ఇదేనని అన్నారు. వైస్ చైర్మన్ ఖాజా, 17వ వార్డు కౌన్సిలర్ మెట్ల గోపి ప్రసాద్, 21 వ వార్డు కౌన్సిలర్ పిచ్చుక సతీష్ బాబు, 9 వ వార్డు కౌన్సిలర్ గరిక ముక్కు చంద్రబాబు తదితరులు తమ పూర్తి సహాయ సహకారాలు నూతన చైర్పర్సన్ కట్టుకుని నాగ కుమారి కి అందిస్తామని సభాముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమం ముగింపులో నూతన చైర్ పర్సన్ గా ఎన్నుకోబడిన కటకం నాగ కుమారి మాట్లాడుతూ, జన రంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, నిత్యం అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం తపించే రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ నేతృత్వంలో తాను పనిచేయడం ఒక అదృష్టంగా భావిస్తానని అన్నారు. తనను చైర్పర్సన్ పదవికి ఎంపిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు, పెడన మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఐ.టి.లో సీట్లు సాధించిన విద్యార్థులు

విశాలాంధ్ర-కోడూరు : కోడూరు శివారు స్వతంత్రపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు ద్వితీయ ప్రతిభను కనపరిచి త్రిబుల్ ఐ.టి.ఫలితాలలో సీట్లు సాధించారని జెడ్పీ పాఠశాల హెచ్ఎం అలా వెంకట రమణ తెలిపారు. జరుగు జగదీష్-నూజివీడి, ఆళ్ళమూడి సరయు-నూజివీడి, ఈర్ల ధనశేఖర్-ఒంగోలు, నాగిడి మనస్విని-శ్రీకాకుళం, పులి నవ్యశ్రీ-శ్రీకాకుళం ఎంపికైనట్లు తెలిపారు.

త్రిపుల్‌ఐటికి ఏకాంత సాయి

విశాలాంధ్ర-పమిడిముక్కల : కపిలేశ్వరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన పదవ తరగతి విద్యార్థి డొక్కు ఏకాంత సాయి నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు యం. ప్రభాకర రావు తెలిపారు.గురువారం ట్రిపుల్ ఐటీ ఫలితాలు విడుదల అయ్యాని దానిలో తమ పాఠశాల కు చెందిన విద్యార్థి వుండటం సంతోషం గా ఉందని అన్నారు.సదరు విద్యార్థి గత పదవ తరగతి ఫలితాల లో 574 మార్కుల తో మండలం ప్రథమ స్థానం పొందాడని తెలిపారు.ఈ సందర్భంగా ఏకాంత సాయి నా ఉపాధ్యాయులు సిఆర్పి పి.రవి తేజ అభినందించారు.కాగ ఐనంపూడి కి చెందిన సుంకర అక్షయ కి ట్రిపుల్ ఐటీ లో ఇడుపులపాయ వచ్చినట్లు ఆమె తెలిపింది.

త్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-చల్లపల్లి : పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు త్రిపుల్ ఐటీ సీట్లు సాధించారు. చల్లపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థి షేక్ షాహెదుల్లా ఖాన్ ఒంగోలులో, కొత్తమాజేరు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని తెనాలి జెస్సికా నూజివీడులో, చల్లపల్లి విజయా అకాడమీ విద్యార్థి షేక్ బైలూన్ ఒంగోలు త్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారు.

భారీ రక్షిత మంచినీటి పథకం పైప్‌లైన్ మాయం

విశాలాంధ్ర-కృత్తివెన్ను : భారీ రక్షిత మంచినీటి పథకం పైపులైను దాదాపు 200 మీటర్లు మేరకు మాయం కావడంతో మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ గరుడ ప్రసాద తో పాటు అధికారులు విస్మయం వ్యక్తం చేశారు. ఎంపీపీ అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీతనపల్లి నుండి నీలిపూడి గ్రామానికి వెళుతున్న మంచినీటి వైపు మాయమైందని నీలిపూడి గ్రామ సర్పంచ్ పాశం కృష్ణ ప్రస్తావించారు. దీంతో అధికారులు తక్షణం విచారణ నిర్వహించి పైపులు ఏర్పాటు చేయాలని ఎంపీపీ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో వర్షాకాలం సీజన్లో అంటి వ్యాధులు అంటు వ్యాధులు సోకకుండా తగిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. మండలంలో గల లక్ష్మీపురం, సీతనపల్లి, చిన్నపాండ్రాక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు ప్రసవాలను నిర్వహించడం తో వారిని సమావేశంలో అభినందించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పిచ్చి బాబు, తాసిల్దార్ వి రామకోటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు సత్యనారాయణ, సర్పంచులు సుబ్రమణ్యం, సునీల్, ఎంపీటీసీ సభ్యులు, ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మేనిఫెస్టో ప్రజల భవిష్యత్‌కు గ్యారెంటీ : ఎమ్. ఎస్. బేగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని సూచనల మేరకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 40వ డివిజన్ అధ్యక్షులు పొనుగుపాటి వెంకటసుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ అలుగండ్ల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గురువారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్. ఎస్ బేగ్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టోను చూసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టుంతుందని అన్నారు. జగనన్న సురక్ష అనే పేరుతో కొత్త డ్రామానని, అది సురక్ష కాదని అది ప్రజలుపై కక్ష్య సాధిస్తున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం పై ఉన్న కక్ష ఏంటో ప్రజలు తమ ఓటుతో నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అనంతరం ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టోను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రెటరీ నారాయణ,గణేష్, బ్రహ్మారెడ్డి, నారాయణ, సురేష్,. శ్రీనివాస్ యాదవ్,. రామానాయుడు, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

కూచిపూడి రోటరీ క్లబ్ బాధ్యతలు చేపట్టిన పాలకమండలి

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి క్లబ్ 2023-24 సంవత్సర పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారంతో బాధ్య తలు చేపట్టారు. ముఖ్యఅతిథిగా రోటరీ జిల్లా 3020 పూర్వపు అసిస్టెంట్ గవర్నర్, ఆడిటర్ జి బాబు శ్రీకర్ (గుడివాడ) పాల్గొని ప్రసంగించారు. సుమారు మూడు దశాబ్దాల క్రితంగ్రామీణ ప్రాంతం లో చిన్న రోటరీ క్లబ్ గా ఏర్పడి పెద్ద క్లబ్బులతో పోటీపడి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాలకమండలి సభ్యులను అభినందించారు. ఈ రోటరీ క్లబ్ నూతన అధ్యక్షునిగా కత్తిక రామాంజనేయులు(పెదపూడి), కార్యదర్శిగా వీరాబత్తిన రవిబాబు(పెదపూడి) లు ఇమీడియట్ ఫాస్ట్ ప్రెసిడెంట్ సెక్రటరీలు బిహెచ్.వి. ఆర్ఎస్ సాయి, పాగోలు రమేష్ బాబుల నుంచి బాధ్యతలు చేపట్టారు. కూచిపూడి రోటరీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గొట్టిపాటి రామకృష్ణారావు, రోటరీ జిల్లా అసిస్టెంట్ గవర్నర్ జి రవీందర్,ప్రసంగించారు. నూతన పాలకమండలి ఉపాధ్యక్షునిగా పిన్నమనేని గోపాలకృష్ణ, ఎగ్జిక్యూటివ్ కార్యదర్శిగా దీవి రామకృష్ణమాచార్యులు, కోశాధికారిగా శ్రీకాకుళపు శ్రీనివాసరావు, యూత్ సర్వీసెస్ డైరెక్టర్ గా బెల్లం కొండవెంకటేశ్వరరావు మెంబర్షిప్ చైర్మన్గా బీహెచ్ వీఆర్ ఎస్ సాయి, సర్వీసెస్ ప్రాజెక్ట్ చైర్మన్గా కోనేరు మంజునాథ్, పబ్లిక్ రిలేషన్ చైర్మన్గా పాగోలు రమేష్ బాబు, ఫౌండేషన్ చైర్మన్ గా కాశీబొట్ల నారాయణమూర్తి లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పి హెచ్ సి ద్వారా విశేష సేవలు అందిస్తున్న వైద్యాధికారి డాక్టర్ ఎం వేద రాజ్ ను, అతిథులను శాల్వాతో పుష్పగుచ్చంతో జ్ఞాపికతో సత్కరించారు.

బైక్ అదుపు తప్పి ఒకరి మృతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : మండల పరిధిలోని బైరాగి పాలెంరోడ్డు వద్ద హైవేపై రెండు ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి గుద్దుకోవడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె చాణిక్య చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం మచిలీపట్నంలో ప ల్లపోతు వీరస్వామి (35) పాల వ్యాపారం ముగించుకొని బైరాగిపాలెం తన నివాసానికి వెళ్తుండగా ముప్వ గ్రామానికి చెందిన మురారి శివరామకృష్ణ తన బుల్లెట్ ని నడుపుతూ వీరస్వామి ద్విచక్ర వాహనం వెనకనుంచి గుదడంతో వీరాస్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు108 కి ఫోన్ చేయగా హుటాహుటిన అక్కడ చేరుకున్నారు. మరో ద్విచక్ర వాహనం దారుడైన శివరామకృష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో సర్వజన ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం విజయవాడకు పంపడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రంలో రామరాజ్యం నడుస్తోంది : ఎమ్మెల్యే సింహాద్రి

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్రంలో రామరాజ్యం పాలన నడుస్తుందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వాలంటీర్లను అవమానపరుస్తూ హేళనగా మాట్లాడటం పద్ధతి కాదని సింహాద్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షులు గుర్రం బసవయ్య, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, పంచాయితీ ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృధ్వీరాజ్, మాజీ ఉపసర్పంచ్ గాజుల జయగోపాల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

చైతన్య రథయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదపారుపూడి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర శుక్రవారం గం 9:30 నిమిషాలకు పామర్రు నియోజకవర్గంలోని మంటాడ గ్రామానికి వస్తుందని, ఉదయం 9:00 గంటల కల్లా యలమర్రు గ్రామానికి చేరుకోవాలని, అక్కడినుంచి మంటాడ బస్సు యాత్రకు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు గురువారం తెలిపారు.

భూషణగూళ్ల సచివాలయంలో ధ్రువపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని భూషణగూళ్ళ గ్రామ సచివాలయం పరిధిలో గురువిందగుంట, మహేశ్వరపురం గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా కుల, మత, ఆదాయ, తదితర 11 రకాల ధ్రువపత్రాలను ఎటువంటి రుసుము చెల్లించకుండా 882 ధ్రువపత్రాలను వాలంటీర్ల ద్వారా అర్జీలు పెట్టుకున్న లబ్ధిదారులకు ఎంపీపీ గోగం సురేష్, వైసిపి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ళ సోమేశ్వరరావు, జిల్లా పశు వైద్యాధికారి, మండల జగనన్న సురక్ష ప్రత్యేక అధికారి, డాక్టర్ ఏ ఎస్ ఏ దివాకర్, ఎంపీటీసీ వేమూరు మోహన్, సర్పంచ్ జువ్వనపుడి రాజు, వైసీపీ నాయకుడు దొండపాటి రాంబాబు, చేతుల మీదుగా ధ్రువపత్రాలను లబ్ధిదారులకు గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ. సీతామహాలక్ష్మి, తహసిల్దార్ వి. నాగభూషణం, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, విఆర్ఓ భగవంతురావు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లెనిన్ భవన్‌కు ఒక చరిత్ర

51 డివిజన్ యువజన సమాఖ్య ప్రథమ మహాసభలో బెరవ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): ఏఐవైఎఫ్ 51వ డివిజన్ ఆధ్వర్యంలో సీపీఐ డివిజన్ కార్యదర్శి దాసిన నారాయణ అధ్యక్షతన యువజన సమాఖ్య ప్రథమ మహాసభకు ముఖ్య అతిథిగా ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు హాజరయ్యారు. నగర యువజన సమాఖ్య సహాయ కార్యదర్శి బెవర శ్రీనివాసరావు మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో లెనిన్ భవనంకు ఒక చరిత్ర ఉందన్నారు. తమ్మిన పోతురాజు, ఉప్పలపాటి రామచంద్ర రాజు, కాకర్లపూడి సుబ్బరాజు, నాజర్‌వలి యువజన సమైక్యగా పనిచేస్తూ సీపీఐ ఎమ్మెల్యేలుగా ప్రజలకు అనేక సేవలు అందించారన్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు 2009 నుండి అనేక పార్టీ జండాలు కప్పుకున్నాడన్నారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో పేదలకు బడుగు బలహీన వర్గాలకు కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో కట్టిన కళ్యాణ మండపాలు, నేడు సచివాలయాలు చేసి పేదలకు అన్యాయం చేశాడన్నారు. గడపగడపకు కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే గొల్లపాలెం గట్టు ప్రాంతంలో ఒక ఇంటి లోపల ఉన్న యువకుడు అడుగుతూ మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏం చేశారని నిలదీస్తే ఆ కుర్రాన్ని జైల్లో పెట్టించడం దుర్మార్గమన్నాడు. సొరంగం ప్రాంతం కొండపై నుంచి రాళ్లుపడి పాదచారులను కాపాడేందుకు, చెట్లు నరికి, ఐరన్ మెస్సలాంటిది వేయమని యువజన సమాఖ్య, సీపీఐ వినతిపత్రం ఇచ్చి రెండు సంవత్సరాలైనా పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. ముందుగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు లంక గోవిందరాజులు మాట్లాడుతూ విజయవాడ నగర కార్పొరేషన్ అయిన తరువాత ప్రథమ మేయర్ టీ వెంకటేశ్వరరావు కొండ ప్రాంతాలను, నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రస్తుత నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేరుకే మేయర్ అని మెడకు ఒక పలకలాగా వేసుకుని తిరగటం తప్ప నగరానికి చేసిందేమీ లేదన్నారు. యువకులంతా ఏకమై పోరాటాలు చేసి, నగర అభివృద్ధికి దోహదపడాలని యువజన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

నూతన కమిటీ : గౌరవ అధ్యక్షులు పి గోపి, అధ్యక్షులు ఆకుల మధు, ఉపాధ్యక్షుడు పి శ్రీను, కార్యదర్శి ఏ జనార్ధన్, సహాయ కార్యదర్శి పి చంద్రశేఖర్, కోశాధికారి ఏ భాను లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో దాసిన శ్రీను, నగర యువజన సమాఖ్య కార్యవర్గ సభ్యులు ఎస్ లాల్ మోహన్, స్థానిక యువకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం

విశాలాంధ్ర-విజయవాడ : అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 60, 61 డివిజన్‌ల ప్రథమ మహాసభ ఘనంగా జరిగింది. వాంబే కాలనీ భగత్ సింగ్ సెంటర్లో కంచర్ల శివ బాబు సభా వేదికలో గురువారం సీపీఐ 61వ డివిజన్ కార్యదర్శి కుచ్చర్ల రామరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ 60వ డివిజన్ కార్యదర్శి వి.పాపారావు ఆరుగురుతో యువజన సమైక్య కమిటీ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బెవర శ్రీనివాసరావు మాట్లాడుతూ వాంబే కాలనీలో యువజన సమైఖ్య, సీపీఐ ఎనలేని కృషిచేశాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, రోడ్లు నిర్మాణాలు, కరెంటు, వాటర్ లైన్‌లను నగర ప్రథమ మేయర్ టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సమకూర్చారని గుర్తు చేశారు. ఇప్పటి కార్పొరేటర్లు ఎమ్మెల్యేలు ఆఫీసులకే పరిమితం తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంఅప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. అధికార దాహంతో లక్షలకోట్ల రూపాయలు అప్పులు తెచ్చి ఎమ్మెల్యేలు మంత్రులు పంచుకోవడమే తప్ప ప్రజలకు ఏమి చేయలేదని ఆరోపించారు. భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు లాంటి మహనీయులు బ్రిటిష్ వాళ్ల చెర నుంచి దేశాన్ని విడిపిస్తే మోదీ, జగన్ లాంటివారు బ్యాంకులు, రైల్వే స్టేషన్లు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, ప్రభుత్వ ఆస్తులు అమ్మేసి వాళ్ళ ఖజానా నింపుకుంటున్నారని చెప్పారు. ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు లంక గోవిందరాజులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయుడుగా ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని యువకులకు చేసిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. ప్రతి ఒక్క యువకుడికి నిరుద్యోగ భృతి ఇస్తానని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని 2019 ఎన్నికల్లో యువకులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో 60, 61వ డివిజన్ యువజన సమైక్య నూతన కమిటీలో డి.దుర్గాప్రసాద్, రఘు, కె.విజయ గోపాల్, కార్తీక్,దుర్గా మల్లేశ్వరరావు, దుర్గారావు ఉన్నారు.

ఉపాధి హామీ సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్

విశాలాంధ్ర-మైలవరం : ఉపాధి హామీ పథకంలో పండ్లతోటల అభివృధి పనులను సద్వినియోగం చేసుకుని రైతులు లాభాలు పొందాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. మైలవరం మండలం చంద్రాల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పండ్ల తోటల పెంపకంలో భాగంగా గురువారం గుణదల పరిశుద్ధ రైతు పొలంలో కలెక్టర్ మామిడి మొక్కలు నాటే పనులను ప్రారంభించి అక్కడి రైతులతో మాట్లాడి, వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండ్లతోటల సాగుతో తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ లాభాలు పొందవచ్చన్నారు. పండ్ల తోటల సాగుతో పాటు వేరుశనగ, కూరగాయలు, మినుము, పెసర వంటి అంతర్ పంటల సాగుతో అదనపు ఆదాయాన్ని పొందవచ్చన్నారు. ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకపై రైతులకు అవగాహన కల్పించి మార్కెట్లో డిమాండ్ ఉన్న పండ్ల రకాలకు ప్రాధాన్యత ఇవ్వటం ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జే.సునీత, సర్పంచ్ జే.జ్యోతి, ఎంపీడీవో బీఎం.లక్ష్మీకుమారి, తహసీల్దారు శ్రీనివాసరావు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జే.గంగాధరరావు, ఏపీడీ వీ.వెంకటేశ్వరరావు, వ్యవసాయ, ఉపాధిహామీ, పంచాయతీరాజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

సీపీఐ సానుభూతిపరుడు బర్ల రమణ మృతి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరుడు బర్ల రమణ(49) మృతి గుండెనొప్పితో మృతిచెందాడు. వార్త తెలిసిన వెంటనే సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్ రాజరాజేశ్వరిపేటలోని ఆయన నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. కమ్యూనిస్టు పార్టీలో 45 సంవత్సరాలుగా పార్టీ సభ్యురాలుగా ఉన్న బర్ల కాంతమ్మ పెద్ద కుమారుడు రమణ హఠాత్తుగా గుండె నొప్పి వచ్చి పడిపోగా వెంటనే ఆస్పత్రికి తీసుకు వెళుతుండగా మార్గమధ్యంలో మరణించాడు. భార్య, కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియచేసి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. సీపీఐ 56వ డివిజన్ కార్యదర్శి ఖలీల్ బేగ్, సహాయ కార్యదర్శి బాబు బాషా, స్థానిక నాయకులు హకీం బేగ్, నారాయణ, పఠాన్ మస్తాన్ ఖాన్, ఇతర రాజకీయ పార్టీల నాయకులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకులు సత్యనారాయణ మృతి

విశాలాంధ్ర-గంపలగూడెం : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సహకార సంఘ అధ్యక్షులు ,మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు షిరిడి సాయి సేవా సంస్థ అధ్యక్షులు నామ .సత్యనారాయణ 70 గురువారం మృతి చెందారు. మండలంలోని పెనుగొలను గ్రామానికి చెందిన నామ. సత్యనారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉంటూ ఈరోజు మృతి చెందారు .ఆయనకు భార్య, ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన మృతదేహాన్ని వివిధ పార్టీల నాయకులు సందర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

తిరుపతమ్మకు ఆషాడం సారె..

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారికి ఆషాడమాసం సందర్భంగా వివిధ గ్రామాల నుంచి గురువారం భక్తులు ఘనంగా అమ్మవారికి సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట గ్రామస్తులు, ముచ్చింతల గ్రామస్తులు, లింగగూడెం గ్రామస్తులు, పాల్గొని అమ్మవారికి సారె సమర్పించినారు. తదుపరి వారికి ఆలయ డిప్యూటీ కలెక్టర్ మరియు కార్యనిర్వహణాధికారి. కె.రమేష్ నాయుడు మరియు ధర్మకర్తల మండల చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు. సాదరంగా ఆహ్వానం పలికి అమ్మవారి ఆశీర్వచనం కల్పించి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

కొణతాలపల్లిలో 'గడపగడపకు -మన ప్రభుత్వం'

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలోని కొణతాలపల్లిలో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలను కొత్తపుంతలు తొక్కించారని అందుకు సచివాలయ వ్యవస్థ ఉదాహరణగా చెప్పవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మీ, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, గ్రామ సర్పంచ్ నంద్రు సౌజన్య, ఎంపీటీసీ అయిలూరి వెంకట్రావమ్మ, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నువ్వుల విశ్వనాథం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి ఓటర్ల తనిఖీ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఏపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ జిల్లా, నగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు 79-విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా ఈ నెల 21 నుండి వచ్చేనెల 21వ తేదీ వరకు బూత్ లెవల్ అధికారులు ఇంటింటి వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితాలో మరణించిన, రెండు సార్లు ఓటరుగా నమోదైన పేర్లు తొలగించటం, పేరు, ఇంటి పేరు, రిలేషన్ టైపు, రిలేషన్ నేమ్, జెండర్, డోర్ నెంబరు తప్పులు సరిచేయటంతో పాటు ఓటు హక్కు లేని వారికి కొత్త ఓటు నమోదు చేయనున్నారు. ఈ కార్యక్రమంపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో గురువారం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి జే.ఉదయభాస్కర్, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి అయిన వీఎంసీ డిప్యూటీ కమీషనర్ వెంకటలక్ష్మి, పశ్చిమ నియోజకవర్గం ఎన్నికల డిప్యూటీ అధికారి తహసీల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.

రేటు తగ్గే వరకు కిలో రూ.30కే టమాటా

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): పశ్చిమ నియోజకవర్గంలో టమాటా రేటు తగ్గేంతవరకు రోజుకొక ప్రాంతంలో కిలో టమోటా రూ 30లకే పంపిణీ చేశారు. టిడిపి మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, సీనియర్ నాయకులు నాగుల్ మీరా ఆధ్వర్యంలో 45 వ డివిజన్ సొరంగం గేదెల రాజు ఇంటి వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుపాకుల రమణమ్మ, పేరం సత్యనారాయణ, ఉండబట్ల వెంకటరావు, పిడుగు దుర్గారావు, సరగడ కృష్ణ, బోయి ప్రసాదు, ఎరుసు రాంబాబు, ఎస్ కే రఫీ, శ్రీనివాస్, పడమట శ్రీనివాస్, తాతారావు, మంగం రాంబాబు, ఈగల సాంబ, దంగేటి శివరాం ప్రసాద్, గుణపర్తి జగదీష్, దవులూరి బాబురావు, బక్కం సత్తిబాబు, గుండు సుధాకర్, పట్నాల రమణ, బొమ్మిడి రాము, లంకలపల్లి వాసు, రాజగిరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నున్నలో కోడలి పై మావ అత్యాచారం!

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: కోడలి పై మావ అత్యాచారంకు పాల్పడిన ఘటన విజయవాడ పాయకాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కోండపల్లికి చెందిన యువతికి, నున్నకు చెందిన ఉమామహేశ్వరరావుకు 6నెలల క్రితం వివాహం జరిగింది. ఫిబ్రవరి నెలలో మావ వెంకటేశ్వరరావు కోడుకును మందలిస్తే ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. నెల రోజుల వరకు ఇంటికి తిరిగి రాలేదు. ఆసమయంలో కోడలి పై వెంకటేశ్వరరావు అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఇంటికి తిరిగి వచ్చిన భర్తలో భార్య జరిగిన విషయం చెప్పింది. దీంతో భర్త తన తండ్రి ఏలా చెడుతారో అలా చేయాలని సూచించాడు. కోడుకు ఇంట్లో లేని సమయం చూసి కోడలి కాళ్ళు కట్టేసి అత్యాచారంకు పాల్పడ్డాడు. బాధితురాలు తన తల్లిదండ్రులకు విషయం తెలిపి పాయకాపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టిపుల్ ఐటిలో సీట్లు సాధించిన విద్యార్థులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : కేవీఆర్ జెడ్పీ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఐఐఐటి సీట్లు సాధించారు. పాఠశాలకు చెందిన రేగండ్ల నాగ త్రిశూల్ నూజివీడు క్యాంపస్ లో, బాడిశ తరుణశ్రీ ఒంగోలు క్యాంపస్ లో ఐఐఐటి సీట్లు సాధించినట్లు హెచ్ఎం కె. జలజ తెలిపారు.

వార్డు వలెంటీర్ పోస్టులకు దరఖాస్తులు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ వార్డుల్లో ఖాళీగా ఉన్న వలెంటీర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురు వారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఈ ఏడాది జూలై 12వ తేదీ నాటికి 18ఏళ్ళు నిండి, 35ఏళ్ళలోపు వయస్సు గల అభ్యర్థులు అర్హులని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని తెలిపారు. విద్యార్హతలు ఇతర ధృవీకరణ పత్రాలను దరఖాస్తుతో జతపర్చి ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు అదనపు కమిషనర్ లేదా వార్డు సెక్రటేరియట్ స్పెషల్ సెల్ ఫోన్ నెంబర్ 8185933187లో సంప్రదించాలని సూచించారు.

వర్షపు నీరు ప్రవహించేలా చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో కురుస్తున్న వర్షపు నీరు డ్రెయిన్స్ ద్వారా వర్షపు నీరు సక్రమంగా ప్రవహించేలా చర్యలు చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా పాలీక్లినిక్ రోడ్డు, మదర్ దెరిసా జంక్షన్ తదితర ప్రాంతాల్లోత గురువారం పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఇంజనీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళికా విభాగం సమన్వయంతో పని చేసి రోడ్లపై నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. మదర్ థెరిస్సా జంక్షన్, పాలీక్లినిక్ రోడ్డు వద్ద క్రాస్ కల్వర్టు, సిద్ధార్థ కళాశాల కాంపౌండ్ వాల్ సమీపంలోని క్రాస్ కల్వర్టు నుండి సిల్ట్ ఎప్పటికప్పుడు శుభ్రం చేసేందుకు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఈఈ ఏఎస్ఎన్.ప్రసాద్, ఏడీహెచ్.శ్రీనివాసు, సిబ్బంది పాల్గొన్నారు.

పీఎం జే జ్యువెల్స్ వివాహ ఆభరణాల 'సీతార కలెక్షన్' ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : విజయవాడలోని వివంతా (ది గేట్ వే) హెూటల్ వేదికగా జరిగిన 3 రోజుల వివాహ ఆభరణాల ప్రదర్శనలో భాగంగా గురువారం'దక్షిణ భారత్లోనే అత్యంత ప్రియమైన ఫైన్ జ్యువెలరీ బ్రాండ్ పిఎమ్ జె జ్యూవెల్స్' ఆధ్వర్యంలో వారు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పిఎమ్ జె సిగ్నేచర్ కలెక్షన్ 'సితార'ను ముఖ్య అతిథి దేవినేని అనుపమ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి దేవినేని అనుపమ సితార కలెక్షన్, వివాహ ప్రదర్శన పట్ల హర్షం వ్యక్తం చేశారు. నెక్లెస్లు, చెవిపోగులు, గాజులు, ఉంగరాలు, పోల్కాతో పాటు నాణ్యమైన డైమండ్స్ తో అలంకరించిన ఆభరణాలు, విలువైన లోహాలతో రూపొందించబడిన అరుదైన ఆభరణాలు సిద్ధంగా ఉన్నాయనీ వివరించారు.

సమరానికి భారత రాష్ట్రపతిచే స్వర్ణ పతకం ప్రదానం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వివిధ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తు విశేష సేవలు అందిస్తున్న డాక్టర్ జీ.సమరానికి రాష్ట్రపతి అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జీ.సమరానికి ఈ నెల 17వ తేదీన న్యూఢిల్లీలతో రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా స్వర్ణ పతకం ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సమావేశంలో సమరంకు ఇండియన్ రెడ్ క్రాస్, ఆయన చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా రాష్ట్రపతి ఈ అవార్డు ప్రదానం చేయనున్నారు.

రక్తహీనతపై అవగాహనకు పీ హెల్త్ వారి నా నా ఎనీమియా బస్సు యాత్ర 2.0

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గత సంవత్సరం భారతదేశం లోని ఉత్తరాది ప్రాంతంలో 'నా నా ఎనీమియా బస్సు యాత్ర'ను విజయవంతగా చేపట్టిన పీఅండ్ హెల్త్, ఫాగ్సి (ఫాగ్సి) (ద ఫెడరేషన్ ఆఫ్ అబ్స్టెట్రిక్ అండ్ గైనకలాజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా) సహకారతో నా నా ఎనీమియా బస్సు యాత్ర 2.0' ను ప్రారంభించింది. భారతదేశంలోని దక్షిణాది ప్రాంతాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించే ఉద్దేశంతో 'నా నా ఎనీమియా బస్సు యాత్ర 2.0' ఐరన్ డెఫిషియెన్సీ ఎనీమియా (ఐడీఏ) పై అవగాహన పెంచుతుంది. విశాఖపట్నంలో ప్రాక్టర్ అండ్ గాంబుల్ హెల్త్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్ట ర్ మిళింద్ థాటే, ఫాగ్సి ప్రెసిడెంట్ డాక్టర్ హృషికేశ్ పాయ్ కలిసి ప్రారంభించిన ఈ యాత్ర ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ మీదుగా సాగి బెంగళూరులో ముగుస్తుంది.

ఆయిల్ పామ్ రైతుల కోసం నూతన సమాధాన్ కేంద్రాన్ని ప్రారంభించిన గోద్రెజ్ ఆగ్రోవెట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆయిల్ పామ్ వ్యాపారం ఆంధ్రప్రదేశ్ లోని సిహెచ్.పోతేపల్లిలో కొత్త సమాధాన్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బుర్జిస్ గోద్రెజ్ ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇది కంపెనీకి 6వ సమాధాన్ కేంద్రం కాగా, గత రెండు దశాబ్దాలుగా వ్యాపార కార్యకలాపాలకు, ఉపాధి అవకాశాలకు ముఖ్యమైన మూలస్తంభంగా ఉన్న సిహెచ్. పోతేపల్లి వద్ద కంపెనీ యొక్క మొదటి మిల్లులో ఉంది. ఆయిల్ పామ్ రైతులకు విజ్ఞానం, సాధనాలు, సేవలు, పరిష్కారాల సమగ్ర ప్యాకేజీని అందించే వన్ స్టాప్ సొల్యూషన్ సెంటర్ సమాధాన్. పామాయిల్ పరిశ్రమలో కీలకమైన తోడ్పాటుదారునిగా ఉండటమే ఈ కేంద్రాల లక్ష్యం. తాజా వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా వారి ఉత్పాదకతను పెంచడంతో పాటుగా రైతులు తమ దిగుబడికి మెరుగ్గా రాబడిని పొందటంలో ఆయిల్ పామ్ రైతులకు సహాయం చేస్తుంది.

ప్లాట్ ఫామ్ 65లో రైల్వే ఫీస్ట్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : భారతదేశంలోని అతిపెద్ద టాయ్-ట్రెన్-నేపథ్య రెస్టారెంట్ అయిన ప్లాట్‌ఫామ్ 65, అంకితభావంతో పనిచేసే భారతీయ రైల్వే ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా 18 శాతం ప్రత్యేక తగ్గింపును ప్రకటించినట్లు ప్లాట్ ఫామ్ 65 వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ తెలిపారు. ఒక ప్రకటనలో తెలిపారు. మన నగరం రైల్వే నెట్‌వర్క్ కు వారి అమూల్యమైన సహకారానికి ప్రశంసా చిహ్నంగా, ప్లాట్‌ఫాం 65 రైల్వే ఉద్యోగులకు కృతజ్ఞత తెలుపుతూ వారికి మద్దతుగా ఈ ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించినట్లు చెప్పారు. ఈ తగ్గింపును పొందేందుకు, రైల్వే ఉద్యోగులు బిల్లింగ్ సమయంలో రెస్టారెంట్‌లో తమ రైల్వే ఉద్యోగి ఐడీ కార్డును చూపించాలన్నారు.

పవన్ పై కేసు ఎత్తివేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై అక్రమ కేసు ఎత్తివేయాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోతిన వెంకట మహేష్ డిమాండ్ చేశారు. వాలంటీర్ల పై తప్పుడు వాఖ్యలు చేశారంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై వాలంటీర్ సురేష్ చేసిన ఫిర్యాదు మేరకు విజయవాడ కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేయడం పై ఆ పార్టీ నాయకులు గురువారం చిట్టినగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల మీద అఘాయిత్యాలు, దాడులకు స్పందించని పోలీసులు ఒక వాలంటీర్ ఫిర్యాదు ఇస్తే వెంటనే కేసు నమోదు చేశారని ఆరోపించారు. ఈ వాలంటీర్స్ మథకాల అమలు కోసం కాకుండా, పథకాల రద్దు కోసం పనిచేస్తున్నారని అన్నారు. వ్యక్తి గత సమాచారం సేకరించే హక్కు వాలంటీర్‌కు లేదన్నారు. వాలంటీర్ వ్యవస్థలో అనేక లోపాలు న్నాయని తెలిపారు. వారు సేకరించే డేటాను హైదరాబాద్‌లోని ఒక కంపెనీకి ఇస్తున్నారని, అందులోని ఉద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జీతాలు ఇస్తున్నారని ఆరోపించారు. వైసీపీ కార్యకర్తలే వాలంటీర్లుగా ఉన్నారని చెప్పారు. వాలంటీర్లు దొంగతనాలు, ఎర్ర చందనం అక్రమ రవాణా, మహిళలపై అత్యాచారం చేయాలేదా అని ప్రశ్నించారు. ప్రజలందరూ వాలంటీర్లకు వారి సమాచారం ఇచ్చే ముందు ఆలోచించాలని కోరారు. అనంతరం రోడ్డు పై భైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: నలుగురు గంజాయి విక్రేతలను విజయవాడ పటమట పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 1.5కీలోల గంజాయి, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. పటమట సీఐ కాశీవిశ్వనాథ్ వివరాలను వెల్లడించారు. నగరానికి చెందిన పుష్పాల ప్రశాంత్ కుమార్, బెల్లం వెంకటేశ్వరరావు, గాలి తేజవర్ధన్, కగ్గా ప్రశాంత్‌లు రామవరప్పాడులోని హనుమాన్ నగర్ కట్ట పై గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్నారని సమాచారంతో వారి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద తనిఖీ చేయగా 1.5కీలోల గంజాయిని లభ్యమైంది. నలుగురిని అరెస్టు చేసి గంజాయితో పాటు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

CHANGE OF NAME

I, **PAPISETTI SESHUMANI (Old Name), W/o. Pasupuleti Veera Raghava** residing in Door No. 42-2/1-206, DRWA-496, FF-1, 3rd line, Devi Nagar, Vijayawada, NTR District - 520003, Andhra Pradesh, Henceforth be known/called as **PASUPULETI VENKATA SESHU MANI** (new name) This may be noted by one and all that, for all my future correspondence/ transactions I Shall be known/called as **PASUPULETI VENKATA SESHU MANI (new name)**

రోడ్లు వేశాకే గ్రామంలో అడుగు పెడతా : ఎమ్మెల్యే రక్షణనిధి

విశాలాంధ్ర-ఎ.కొండూరు : మీ గ్రామంలో వచ్చే రోడ్డు కాకుండా గ్రామములో అంతర్గత రోడ్లు సమస్య కూడ ఉందని అందువల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు అని అందువల్ల మీ గ్రామంలో వచ్చే రోడ్డుతో పాటు అంతర్గత రోడ్ల నిర్మాణం పూర్తి అయ్యాకే మీ గ్రామంలో అడుగు పెడతానని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణానిధి కెశ్యాతండా వాసులకు శబదం చేశారు. శుక్రవారం మండలంలోని కేశ్యాతండా గ్రామపంచాయతీ పరిధిలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్యాహించారు. ఈ సందర్భంగా తాము ఎప్పటి నుండో తమ గ్రామంలోకి వెళ్లే రోడ్డు నిర్మాణం చెప్పట్టలేదని గ్రామస్థుల నుండి నిరసన సెగ తగిలింది ఎమ్మెల్యే గడప-గడపకు కార్యక్రమం నిర్వహించే సమయంలో ఓ మోస్తరు వర్షం కురవడం వల్ల కృష్ణారావుపాలెం నుండి కేశ్యా తండా కు వెళ్లే రోడ్డుతో పాటు తండాలో అంతర్గత రోడ్లు కూడా బురద మాయం గా మారడంతో బురధ లోనే గడప-గడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జరపల జమలమ్మ పెదబాబు ఎంపీపీ కలసాని నాగలక్ష్మి చెన్నారావు జడ్పీటీసీ భూక్యా గానియ్య, కృష్ణరావుపాలెం సర్పంచ్ పర్వతనేని నాగమల్లేశ్వరి, చంద్రమోహన్, ఎంపీటీసీ భరోతు వెంకటేష్ నాయక్, కుక్కల వైకుంటారావు, మోర్ల లక్ష్మీ సాంబశివరావు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు అందాలనే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందనివారికి సాంకేతిక సమస్యలను సరిచేసి వారికి కూడా సంక్షేమ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని 13 సచివాలయం (27, 28, 29 వార్డులు), 5వ సచివాలయం (10, 11 వార్డులు)లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్య వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.సంక్షేమ పథకాల అమలులో మన జగన్ మోహన్ రెడ్డికి సాటి ఎవ్వరూ లేరని అన్నారు.గత చంద్రబాబు పాలనలో అర్హులై ఉండి కూడా ఎవరికి సంక్షేమం అందేది కాదని మన జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం అందుతుందన్నారు. జగ్గయ్యపేట పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్లు నంబూరి రవి,అల్లూరి భాస్కర్,పట్టణ అనుబంధ విభాగాల అధ్యక్షులు గుంజా లక్ష్మణ,బద్దు నాయక్, చారుగుండ్ల కొండ,కౌన్సిలర్లు పందుల రోశయ్య,వట్టెం మనోహర్, మోరే రామారావు,తన్నీరు నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి పథకాలు

విశాలాంధ్ర-కంచికచర్ల: పేదవాడు ఎలా ఉన్నా ఏ ఒక్కరూ పట్టించుకొని పరిస్థితిలు పోయి ప్రతి పేదవాడికి మంచిజరగలన్న తపన, తాపత్రయంతో అడుగులు ముందుకు వేస్తున్న ప్రభుత్వం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా కంచికచర్ల పంచాయతీ కార్యాలయం ఆవరణలో సచివాలయం 1 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, లబ్దిదారులకు సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న తపన, తాపత్రయంతో అడుగులు ముందుకు వేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సునీత ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు ఎంపిపి షేక్ మలక్ బషీర్ ఎంపిటిసి సభ్యులు నన్నపనేని నరశింహరావు మాదుగుల మధు సొసైటీ ఛైర్పర్సన్ కాలవ పెద్ద బాబు, అమర్లపూడి యోహాను, ఎంపిడిఓ బాలశంకర్ డిప్యూటీతాహసీల్దార్ నాగులు మీరా, కార్యదర్శి ఖాదర్ మీర్జా వలి,ఎపిఎం భాస్కరరావు, వేల్పుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు మైలవరం

EP No : 14/2014 in O.S.No.71/2009

Between

సప్తగిరి గ్రామీణ బ్యాంక్, నాగులూరు - డిహెచ్ఆర్/వాది

మరియు

నరెడ్ల రాధాకుమారి 3 ఇతరులు - జెడిఆర్స్/ప్రతివాదులు

JDR 2: నరెడ్ల రవికుమార్‌రెడ్డి, తండ్రి లేటు అంజిరెడ్డి, ఎంప్లాయి, ఎల్.బి.ఆర్.సి. కాలేజి, మైలవరం, ఎన్‌టిఆర్ జిల్లా.

JDR 3: గాదె రోజారాణి, భర్త కృష్ణారెడ్డి, రామచంద్రాపురం గ్రామం, ఎ.కొండూరు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

JDR 4 : నరెడ్ల సంధ్యారాణి, భర్త భాస్కర్‌రెడ్డి, ఎఇఇఆర్‌డబ్ల్యుఎస్, ఆర్/ఓ. నూజివీడు గ్రామం, ఎన్‌టిఆర్ జిల్లా.

పై కోర్టునందు మీయొక్క హాజరు నిమిత్తం ది. 17-7-23 తేదీన వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున ఉదయం 10.30ని.లకు మీరుగానీ, మీ తరఫున లాయర్‌గానీ హాజరై మీయొక్క సమాధానం తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా : 17-7-2023

॥పై కోర్టు ఆర్డర్॥

పి.వి.శేషగిరిరావు, ముత్య ప్రసాద్, న్యాయవాదులు, మైలవరం. సెల్ : 9848211112

నోటీసు

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు మైలవరం

IA No : 204/20, O.S.No.32/2016

Between

M/s. Sri Sai Balaji Enterprises జి.కొండూరు - పిటిషనర్/వాది

మరియు

కొవ్వూరు వీరయ్య వగైరాలు - రెస్పాండెంట్/ప్రతివాదులు 3,4

R3 కొవ్వూరు ప్రియాంక, తండ్రి లేటు వీరయ్య, గడ్డమణుగు గ్రామం, జి.కొండూరు మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా.

R4 కొవ్వూరు స్పందన, తండ్రి లేటు వీరయ్య, గడ్డమణుగు గ్రామం, జి.కొండూరు మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా. - ప్రతివాదులు 4,5

పై కోర్టునందు మీయొక్క హాజరు నిమిత్తం ది. 18-7-23 తేదీన వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున ఉదయం 10.30ని.లకు మీరుగానీ, మీ తరఫున లాయర్‌గానీ హాజరై మీయొక్క సమాధానం తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : 18-7-2023

॥పై కోర్టు ఆర్డర్॥

పి.వి.శేషగిరిరావు, పి.పద్మశ్రీ, న్యాయవాదులు, మైలవరం. సెల్ : 9848211112